నేడు విద్యాసంస్థలకు సెలవు

- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటం వల్ల, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. ఈ నేపథ్యంలో శనివారం జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

ఇసుక అక్రమ రవాణాను తక్షణమే అరికట్టాలి

కమిటీ సభ్యులకు ఆదేశాలు జరీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా ను తక్షణమే ఆపాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. రెవిన్యూ వారు కేసు లు పెడుతున్నప్పటికీ పోలీస్ శాఖ చర్యలు తీసుకోవడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టర్ అయన ఛాంబర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ జిల్లా స్థాయి కమిటీ సభ్యులంతా క్షేత్ర స్థాయి లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలని రవాణా అధికారులకు ఆదేశించారు. తక్షణమే సిసి కెమెరాలను ఏర్పాటుచేయాలని మైన్స్ డిడి కు ఆదేశించారు. పోలీస్, రెవిన్యూ, మైన్స్, రవాణా శాఖల అధి కారులు వెంటనే తనిఖీలు నిర్వ హించి అక్రమ రవాణా ను అరికట్టా లని సూచించారు. గ్రామ స్థాయి లో ట్రాక్టర్లతో అమ్మకుండా చూడవలసిన బాధ్యత వి ఆర్ ఓ లదేనని తెలిపారు. ఒక గ్రామం నుండి వేరొక గ్రామానికి ట్రాక్టర్ల ద్వారా తరలించకుండా తగు చర్యలు తీసుకో వాలని తెలిపారు. సమావేశంలో జే.సి కార్తీక్, ఆర్.డి.ఓ లు సూర్యకళ, శాంతి, సాయిశ్రీ, అదనపు ఎస్.పి అసమా ఫర్వీన్, పిసిబి డిడి సరిత, మైన్స్ డి డి సూర్య చంద్ర రావు, భూ గర్భ జలశాఖ డిడి దుర్గాప్రసాద్, ట్రాన్స్పోర్ట్, పంచాయతి అధికారులు పాల్గొన్నారు.

ఏపీ ఐఐసీ భూములపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ఏపీఐఐసీ కి కేటాయించిన భూములపై సమగ్ర నివేదికనివ్వాలని కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. క్లియర్ గా ఉన్న భూములను ఏపీఐఐసీ కి అప్పగించాలని, మిగిలిన భూముల వివరాలను , ప్రస్తుతం వాటి స్టేటస్ ను తెలుపుతూ వారం రోజుల్లో నివేదికనివ్వాలని తెలిపారు. శుక్రవారం కలెక్టర్ తన ఛాంబర్ లో ఏపీఐఐసీ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇదివరకు ఏపీఐఐసీ కు కేటాయించిన 250 ఎకరాల భూముల ను ఏ విధంగా అభివృద్ధి చేసింది , ఎలాంటి చర్యలు తీసుకున్నది ఆ శాఖ అధికారులను అడిగారు. రెవిన్యూ అధికారులతో మాట్లాడుతూ ఏపీఐఐసీ వారికి భూముల రివైజ్డ్ రేట్లను తెలియజేస్తూ లేఖ రాయాలని తెలిపారు. ఏపీఐఐసీ కు వినియోగపడని, వారు చెల్లింపులు చేయని భూములను విత్ డ్రా చేసుకోవాలని తెలిపారు. భూములు ఇచ్చే పరిస్థితి లేని చోట వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని అన్నారు. 15 రోజుల్లో మరల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ లోపల మొత్తం భూముల పై నివేదికలు ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో జె.సి కార్తీక్, ఆర్.డి.ఓ లు సూర్య కళ, శాంతి, సాయి శ్రీ, తహశీల్దార్లు, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

భూసేకరణకు భూములు ఇచ్చి సహకరించండి

బొబ్బిలి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల గాంధీ

విశాలాంధ్ర-బొబ్బిలి: వెంగలరాయ సాగర్ ప్రాజెక్టు కాలువాలకు అవసరమైన భూములను సంబంధిత రైతులు భూ సేకరణకి ఇచ్చి భూసేకరణ అధికారులకు సహకరించాలని బొబ్బిలి భూసేకరణ కార్యాలయ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల గాంధీ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం చింతాడ గ్రామంలో వెంగళ రాయ సాగరం కాలువ అడిషినల్ ఆయకట్టు కొరకు కుడి ప్రధాన కాలువ భూ సేకరణ మరియు నష్టం పరిహారం కొరకు చింతాడ గ్రామంలో భూములిచ్చిన రైతులతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల గాంధీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, కళ్యాణ చక్రవర్తి, మండల డిప్యూటీ సర్వేయరు, రైతుల తరఫున తమ్మిరెడ్డి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి : తహసిల్దార్

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ప్రస్తుతం కొనసాగుతున్న తుఫాను పట్ల మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసల్దార్ డి ఎం జి ఎన్ ప్రసాదరావు, ఎంపీడీవో కే రూపేష్ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ భవనంలో విలేకరులతో మాట్లాడుతూ రానున్న నాలుగు రోజుల్లో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెరువులు గండిపడిన, గృహాలు వరద ఉధృతకు దెబ్బతిన్న కూలిపోయిన వెంటనే ప్రతి గ్రామంలో వీఆర్వో , వీఆర్ఏ పర్యవేక్షణ ఉంటుందని, అలాగే ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో సెక్రటరీ, సచివాలయ సిబ్బంది ఉంటారని పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు చేపట్టి తాగునీరు కొరత లేకుండా, అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టామని ఎంపీడీవో కే రూపేష్ తెలిపారు. ప్రతి గ్రామంలో విష జ్వరాలు, డయేరియా, మలేరియా, ఏ ఇతర వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామ స్థాయిలో ఉంటారని వైద్య అధికారి బి అనిల్ కుమార్ తెలిపారు. తుఫాను పట్ల మండల ప్రజలు ఏ రకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్న తహశీల్దార్, ఎంపీడీవో, దృష్టికి వెంటనే తెలియవరచి నట్లయితే వెంటనే తగు సహాయ సహకారాలు చర్యలు చేపడతామని తహశీల్దార్, ఎండిఓ తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్, ఈవో అండ్ వి ఆర్ డి జి జ్ఞానేశ్వర్ రావ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపట్టండి

మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పారిశుద్ధ్య సిబ్బందితో పురపాలక సంఘ పరిధిలో గల మంచినీటి బావులను బ్లీచింగ్ పౌడర్ సోడియం హైపోక్లోరైడ్ ఉపయోగించి క్లోరినేషన్ పనులు దొరగా నిర్వహిస్తున్నారు. సంబంధిత సిబ్బంది సీజనల్ వ్యాధుల పైన అప్రమత్తంగా ఉండాలని కోరారు.

తాగునీటి విషయంలో అశ్రద్ధ వద్దు : ఎమ్మెల్యే లోకం నాగమాధవి

విశాలాంధ్ర-డెంకాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగమాధవి హాజరైనారు ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో గ్రామపంచాయతీలో జరుగుతున్న కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించారు ఈ సందర్భంగా పలువురు గ్రామంలో ఉన్న సమస్యలపై అధికారుల సమక్షంలో సమస్యలను వివరించారు విషయాలు విన్న ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు సలహాలు చేసి తర్వాత జరగబోయే సమావేశం నాటికి ఇవన్నీ పూర్తిచేయాలని తెలిపారు. దీనిలో భాగంగా డెంకాడ ఎంపీటీసీ గ్రామంలో గత మూడు రోజుల నుండి త్రాగునీరు సరఫరా సరిగా జరగటం లేదని తాగునీరు అంతా కలర్ గా వస్తున్నాయని అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే అధికారులతో ఈ విషయంపై దృష్టి సారించి తాగునీటి విషయంలో అశ్రద్ధ చేయవద్దని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు అలాగే సీజనల్ వ్యాధులు నివారణ కొరకు టైఫాయిడ్ మలేరియా డెంగు మరియు వ్యాధులు రాకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు మోపాడు పిహెచ్సి అధికారి ఆసుపత్రికి ఏఎన్ఎంలు నియమించాలని ఆసుపత్రి పరిరక్షణకు నైట్ వాచ్మెన్ ఇవ్వాలని కోరారు అలాగే వ్యవసాయానికి సంబంధించిన మండలంలో గల వ్యవసాయ రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు తగు జాగ్రత్తలు చేపట్టాలని రైతులు సమయానికి తగినట్లుగా ఎరువులను స్టాకు పెట్టాలని కౌలు రైతులు ప్రభుత్వం నుంచి అందించిన సహాయం నేరుగా అందేలా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు విద్యుత్ పై మాట్లాడుతూ వర్షాకాలం కాబట్టి విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు మాట్లాడుతూ నూతనముగా ఎన్నికైన ఎమ్మెల్యే లోకం నాగమయ్య మాధవి నియోజకవర్గంలో ఉన్న ఎంపీపీ జడ్పిటిసి సర్పంచులతో సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో .రామారావు ఎంపీడీవో. ఏ లవ రాజు జడ్పీపీ టిసి బడికొండ లక్ష్మి ఎంపీపీ .బంటుపల్లి వాసుదేవరావు వైస్ ఎంపీపీ .పిన్నిటి తమ్మునాయుడు తెలుగుదేశం సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు గ్రామపంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

నూతన కోర్టు సముదాయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

ఎమ్మెల్యే బేబీ నాయన ను కలిసిన న్యాయవాదులు

విశాలాంధ్ర-బొబ్బిలి : స్థానిక నూతన కోర్టు సముదాయ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరుకు కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కేకే రంగారావు (బేబినాయన) ని న్యాయ వాదులసంఘం అధ్యక్షులు పి.మోహన్ మురళికుమార్, కార్యదర్శి కొల్లి సింహాచలం, సీనియర్ న్యాయవాదులు కందాపు ప్రసాద రావు అలజంగి చంద్రశేఖర్ చెల్లారపు సత్యనారాయణ గంటి గోపాలకృష్ణశర్మ ఎం విజీ ప్రసాదరావు ఎం ఆనంద్ కుమార్, అమరాపు రామకృష్ణ, తదితరులు శుక్రవారం రాజా ప్యాలెస్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం కోర్టు భవన సముదాయ నిర్మాణాల కోసం అన్ని అనుమతులు మంజూరుచేసిందని నిధులు మంజూరు చేయకపోవడంతో నిర్మాణ పనులు జరగడం లేదని నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, న్యాయశాఖ కార్యదర్శి, న్యాయశాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం చేయాలని కోరారు. న్యాయవాదుల సంఘం నాయకులు ఇచ్చిన సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి తీసుకువెళ్లి నిధులు మంజూరయ్యాలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) హామీ ఇచ్చారు.

వైసిపి పాలనలో భూకబ్జాలు, అవినీతి అక్రమాలు..

శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ: గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూ అక్రమాలుజరిగాయని.వాటి విలువ 35,576 కోట్లు పైనే ఉంటుందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి దుయ్యబట్టారు. శుక్రవారం లక్కవరపుకోట లోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విశాఖలో రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయాగ్రీవ భూములను, తిరుపతి వినుకొండ లోని మఠం భూములను,పుంగనూరులో 982 ఎకరాలను కూడా కొట్టేశారన్నారు.దస్పల్లా భూములను కొట్టేసి ఇల్లు కట్టారని,రుషికొండలో రూ.500ల కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజాధనాన్ని వృథా చేసిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుందన్నారు. భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్ల ఖర్చు చేసి భూముల రీ-సర్వే పేరుతో పాసుబుక్ లపై జగన్ చిత్రం ముద్రించడం దారుణం అన్నారు.అలాగే వైసిపి జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు ఇచ్చుకున్నారు.హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసీపీ నేతలు నిర్ణయించేవారని. అందుకు ముందే స్థలం కొని తిరిగి ప్రభుత్వానికి అధిక రేటుకు అమ్ముకుని. అనేక రేట్లు పరిహారం కొట్టేశారన్నారు. కొండలను సైతం జగన్ రెడ్డి ప్రభుత్వం అనకొండల్లా మింగేసి గుండులు కొట్టేసి.ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధం గా వైసిపి ఎమ్మెల్యేలే అక్రమంగా భూగర్భ వనరులను దోచుకున్నారన్నారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో 101 కోట్ల ఆస్తికాజేసేందుకు ప్రయత్నించారరూ. 13 వేల 800 ఎకరాల హవ భూములను వైసీపీ నేతలకు దారాదత్తంచేశారనిమండిపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎల్.కోట మండల మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, కొత్తవలస మాజీ జెడ్పిటీసీ కోళ్ళ శ్రీను, జామి మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎర్నాయుడు, విశాఖ పార్లమెంట్ వెలమ సాధికార సమితి కన్వీనర్, రైతు విభాగం అధ్యక్షులు తిక్కాన దేముడు, క్లస్టర్ ఇంచార్జ్ కాపుగంటి వాసు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్,బ్రహ్మాజీ,యేదువాక గణేష్ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ కు 10వేల విరాళం

కలెక్టర్ డా ॥ బి.ఆర్ అంబేద్కర్ కి అందజేసిన పూసపాటి అశోక్ గజపతిరాజు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర మాజీ మంత్రివర్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు గారిని వారి నివాసంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. బి.ఆర్. అంబెద్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్లో భోజన సదుపాయం కోసం విరాళంగా రూ.10వేల చెక్కును జిల్లా కలెక్టర్కి పూసపాటి అశోక్ గజపతి రాజు అందజేసారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు.

శిథిలావస్థలో చీపురుపల్లి రెవెన్యూ కార్యాలయం...

జోరు వానలతో బిక్కుబిక్కుమంటున్న ఉద్యోగులు

విశాలాంధ్ర-చీపురుపల్లి: రెవెన్యూ డివిజన్ హోదా కలిగిన చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో అందులో పని చేస్తున్న ఉద్యోగులు బిక్కుబిక్కుమంటు కాలం గడుపుతున్నారు. ప్రధానంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలు కారణంగా ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్న తాసిల్దార్ కార్యాలయం పెచ్చులు ఊడిపోవడంతో పాటు వివిధ విభాగాలలో వర్షపు నీరు చుక్కలు చుక్కలు గా పడడం రెవిన్యూ రికార్డులు సైతం సదలు పట్టి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. ప్రత్యేకించి కంప్యూటర్ విభాగంలో విద్యుత్ వైర్లు ఫ్యాన్లు కూడా వర్షపు దాటికి క్రిందికి వేలాడుతుండడంతో అందులో పని చేస్తున్న ఉద్యోగులు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని పనిచేస్తున్నారు. అదేవిధంగా రెవిన్యూ రికార్డులు, సర్వే రికార్డులు, కంప్యూటర్ సిస్టంలు ఉన్న విభాగాల్లో కూడా వర్షపు నీరు చిమ్ముతుండడంతో ఉద్యోగుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 15 ఏళ్లుగా ఈ భవనం శిథిలావస్థకు చేరుకుందంటూ పలువురు అధికారులు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ

ఇటువంటి పరిష్కారం లభించలేదంటూ ఉద్యోగులు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో నూతన భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరైనప్పటికీ నేటివరకు పనులు ప్రారంభించకపోవడం పట్ల పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. రికార్డులు సక్రమంగా ఉన్నచోటే ఎన్నో రకాల భూవివాదాలు తలెత్తుతున్నప్పటికీ ఈ కార్యక్రమంలో రెవెన్యూ రికార్డులు వర్షాలు కారణంగా ఏమాత్రం పాడైన మండలంలో రెవిన్యూ కి సంబంధించిన పలు భూవివాదాలు పెరిగే ప్రమాదం ఉందంటూ పలు అభిప్రాయపడుతున్నారు. కూటమి ప్రభుత్వం శిథిలావస్థకు చేరుకున్న చీపురుపల్లి రెవెన్యూ కార్యాలయం పై దృష్టి సారించి కార్యాలయం భద్రత తో పాటు రెవెన్యూ రికార్డుల భద్రతను కూడా కాపాడాలంటూ పలువురు కోరుతున్నారు.

తీరప్రాంతాల అభివృద్ధికి సిఆర్జెడ్ 2019 నోటిఫికేషన్ దోహదం

పర్యాటక అభివృద్ధికి ఊతమివ్వనున్న తీర నియంత్రణ తాజా నోటిఫికేషన్
ప్రజల అభిప్రాయాలను రాష్ట్రస్థాయి కమిటీకి నివేదిస్తాం : జేసీ కె.కార్తీక్
కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్పై ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర-విజయనగరం: సముద్రతీరప్రాంతాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి, ఈ ప్రాంతంలో ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు తీర నియంత్రణ నోటిఫికేషన్(సి.ఆర్.జెడ్-2019) దోహదపడుతుందని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన తాజా నోటిఫికేషన్ మేరకు జిల్లాస్థాయి కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాల్సి వుందని పేర్కొంటూ, ప్రజలు వ్యక్తంచేసే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునే దీనిని రూపొందిస్తారని తెలిపారు. కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపకల్పన కోసం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తీర నియంత్రణ నోటిఫికేషన్పై ప్రజలు వ్యక్తంచేసే అభిప్రాయాలను రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన పర్యావరణ ప్రభావ అంచనా కమిటీకి నివేదించడం జరుగుతుందన్నారు. 2011 నాటి తీర నియంత్రణ చట్టంతో సరిపోల్చి చూసి నట్లయితే 2019 నోటిఫికేషన్ అభివృద్ధి పనులు చేపట్టేందుకు, పర్యాటక వసతులు కల్పించేందుకు ఎంతో అనుకూలంగా వుంటుందన్నారు. తీరప్రాంత పరిరక్షణను దృష్టిలో వుంచుకొని తీరప్రాంతంపై ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్న వివిధ వర్గాల వారి అవసరాలను పరిగణనలోకి తీసుకుంటూ దీనిని రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం దేశంలో 2011 నాటి సి.ఆర్.జెడ్. నిబంధనలే అమలులో వున్నాయని, 2019 నోటిఫికేషన్కు అందరి ఆమోదం లభిస్తే ఇది అమలులోకి వస్తుందన్నారు. తాజా నోటిఫికేషన్ ద్వారా గతంలో కంటే సి.ఆర్.జెడ్. ప్రాంతాన్ని కుదించడం జరిగిందని, తీరానికి మరింత దగ్గరగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టే అవకాశాలు వుందన్నారు. మత్స్యకారుల ఆవాసాలు కూడా సముద్ర తీరానికి గతంలో కంటే మరింత సమీపంలో ఏర్పాటు చేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధి సుభాని మాట్లాడుతూ తీర నియంత్రణ నోటిఫికేషన్-2019 వల్ల వివిధ రకాల అభివృద్ధి పనులకు, పర్యాటక వసతులకు, మత్స్యకారులకు లభించే వెసులుబాట్లను వివరించారు. తీర నియంత్రణ చట్టంలో భాగంగా 50 మీటర్ల లోపు, 100 మీటర్లలోపు, 200 మీటర్లలోపు అనుమతించే కార్యకలాపాలను గురించి వివరిం చారు. కాలుష్య నియంత్రణ మండ లి పర్యావరణ ఇంజనీర్ సరిత మాట్లాడుతూ జిల్లాలోని తీరప్రాంత అభివృద్ధి లో భాగస్వాములైన వివిధ వర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకొని జిల్లా కోస్టల్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ద్వారా నియమితులైన కన్సల్టెంట్ సంస్థ ప్రతినిధులు యోగరాజ్, కరుణానిధి సి.ఆర్.జెడ్.2019 లోని అనుకూలాంశాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన మత్స్యకార ప్రజా ప్రతినిధులు తీర నియంత్రణ చట్టంపై తమ అభిప్రాయాలను తెలిపారు. పలువురు ఎంపిటిసిలు, మాజీ స్థానిక ప్రతినిధులు మాట్లాడుతూ తీరప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న రసాయనిక, ఫార్మా పరిశ్రమల నుంచి విడుదల అవుతున్న కాలుష్య కారక వ్యర్థాల వల్ల సముద్రజలాలు కలుషితమై మత్స్య సంపద తగ్గిపోతోందని, తమ జీవన పరిస్థితులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు శుద్ధిచేసిన తర్వాత మాత్రమే సముద్రంలోకి విడిచిపెట్టేలా నియంత్రణ చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలిని వారు కోరారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మత్స్యకార ప్రతినిధులు బర్రి చిన్నప్పన్న, మైలపల్లి సింహాచలం, తాత, అప్పలసూర్యనారాయణ, నూకరాజు, ఎంపిటిసి పతివాడ అప్పలనాయుడు తదితరులు మాట్లాడారు.

బొడ్డవరలో పోలీసు చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, బొడ్డవరలో విశాఖ-అరకు ప్రధాన రహదారిపై ఉన్న పోలీసు చెక్ పోస్టును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆకస్మికంగా గురువారం రాత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్.. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు ఏవిధంగా చేపడుతున్నది, ఎంతమంది సిబ్బంది విధుల్లో ఉంటున్నది స్థానిక పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, తనిఖీలను క్షుణ్ణంగా చేపట్టాలని పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐ కే.కే.వి. విజయానాథ్, ఇతర అధికారులు, చెక్ పోస్టు సిబ్బంది ఉన్నారు.

సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి

మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణ ప్రజలు సకాలంలో మున్సిపల్ కి చెల్లించవలసిన ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి అధ్యక్ష తన వార్డు సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలకు ఇంటి పన్నులు, కులాయి పన్నులు, ఖాళీ స్థలముల పన్నులు మరియు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెల వసూళ్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంకను వసూలు కావలసిన మొత్తం అధికంగా ఉన్నందున కలెక్షన్ డ్రైవ్ ఏర్పాటు చేసి వసూళ్ళు ప్రారంభించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, రెవెన్యూ ఆఫీసర్ రెవెన్యూ విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఇకపై నిఘా

గ్రామాల్లో అరికట్టే బాధ్యత విఆర్వోలపైనే...

విశాలాంధ్ర-జామి: ఇన్నాళ్ళు ఇసుక దందాలు సాగించిన అక్రమార్కులు ఇకపై జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ నూతనవిదానాలే. తాజాగా గ్రామాల్లో సైతం ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లాస్థాయి కమిటీ నిఘాపెట్టాలని నిర్ణయించింది. శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆద్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రధానంగా గ్రామాల్లో అనుమతులు లేకుండా ఇసుకను నదులనుంచి భారీఎత్తున తరలిస్తున్నారు. ఈ రవాణాఇకపై జరగకుండా చూడాలంటే నిఘా పెట్టాలని నిర్ణయించారు. గ్రామాల్లో విఆర్వోలే ట్రాక్టర్పై ఇసుకరవాణాను అరికట్టాలని, దీనిపై తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. మండలంలోని జామి, అన్నంరాజుపేట, కుమరాం, ఎంకెవలస, భీమసింగి, విజినిగిరి, తాండ్రంగి, తానవరం గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. నూతన విదానంతో ఆయాగ్రామాల్లో విఆర్వోలు మరింత నిఘా పెట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

రక్తదానం చేసి ఉదారతను చాటుకున్న యువత

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఇటీవలకాలంలో విషజ్వరాలతో బాధ పడుతున్న కాళవరాజుపేట గ్రామస్తులకు శుక్రవారం పలువురు స్థానిక యువకులు రక్తదానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఎలక్ట్రికల్ సచివాలయ సిబ్బంది కే.వినోద్ (గంగన్నపాడు), నవీన్(తీర్లం) సునీల్ (పూనువలస) కాలం రాజుపేట జ్వర బాధితులకు ఇచ్చి ఆదుకున్నందుకు జ్వరాలబారిన పడిన బాధితులను ఆదుకోవడంలో ఆ గ్రామానికి చెందిన పలువురు సంతోషం వ్యక్తం చేశారు.